News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :264 | ఖమ్మం | సోమవారం నవంబర్ 3, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# వరల్డ్ కప్ మనదే

## విశ్వవిజేతగా భారత మహిళల జట్టు..
## ఫైనల్లో సౌతాఫ్రికాపై గ్రాండ్ విక్టరీ



- చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు... తొలిసారి వరల్డ్ కప్ కైవసం
- మహిళల ప్రపంచకప్‌ను గెలుచుకున్న భారత జట్టు
- ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం
- బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ (87), దీప్తి శర్మ (58) హాఫ్ సెంచరీలు
- బౌలింగ్‌లో 5 వికెట్లతో దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించిన దీప్తి శర్మ
- సఫారీ కెప్టెన్ లారా వోల్వార్డ్ (101) అద్భుత సెంచరీ వృథా
- భారత ఆల్‌రౌండర్ల ప్రదర్శనతో సొంతమైన ప్రపంచ టైటిల్

వివరాలు 2లో..

## చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ జగన్



తాడేపల్లి, నవంబర్ 02: మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ ను వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహన రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాశీబుగ్గ ఘటన పై డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఆలయంలో తొక్కిసలాట, తుఫాన్ లో ప్రభుత్వ వైఫల్యాల నుంచి చంద్రబాబు దృష్టి మళ్లించడానికే

వివరాలు 2లో..

## బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి



పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కర్నూలు నగరంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్నూలులో అసంపూర్తిగా ఉన్న బీసీ భవనం నిర్మాణానికి తన ఎంపీ లాడ్స్ నుంచి రూ.కోటి ఇస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టేలా కృషి చేయాలని కోరతామన్నారు.

వివరాలు 2లో..




# రసవత్తరంగా ఉపఎన్నిక

## ప్రత్యర్థి బలంగా ఉన్న బస్తీలపై గురి
## మోహరించిన ప్రధాన పార్టీల పదాతి దళాలు
## కీలకంగా రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ, షేక్‌పేట

జూబ్లీహిల్స్... ఈ ఉప ఎన్నికలో గెలుపు.. మరెన్నో మలుపులకు మూలం కావొచ్చని భావిస్తున్న ప్రధాన పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. విజయాన్ని దక్కించుకునేందుకు ఉన్న ఏ అవకాశాన్నీ జారవిడుచుకోకూడదని వ్యూహ.. ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి. నియోజకవర్గంలో నాలుగు లక్షల మంది ఓటర్లున్నా అందులో 50 శాతం మందే అభ్యర్థుల తలరాతలు మార్చవచ్చని నేతలు విశ్వసిస్తున్నారు. 2009లో 52.76 శాతం, 2014లో 50.18 శాతం, 2018లో 45.59 శాతం, 2023లో 47.49 శాతం ఓట్లు పోలవడమే తాము ఇలా విశ్లేషించడానికి కారణమని చెబుతున్నారు. అంటే మొత్తం ఓట్లలో 30 శాతం ఓట్లు తెచ్చుకున్న అభ్యర్థికి గెలుపు నల్లేరుపై నడకే. ఏడు డివిజన్లు ఉన్న 'హిల్స్'ను గుప్పెట పట్టేందుకు పార్టీలు బలగాలను మోహరించాయి. ఏ ఓటరు ఎక్కడున్నారు.. ప్రత్యర్థి ప్రాంతాలు ఏవి.. ఏ సంఘాన్ని మచ్చిక చేసుకుంటే ఓట్లు మళు ్లతాయనే వ్యూహాలు ఇక్కడ గంట గంటకూ పదును తేలుతున్నాయి. ఈ నెల 11న జరిగే ఉప ఎన్నికలో సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారత రాష్ట్ర సమితి నుంచి మాగంటి సునీత గోపీనాథ్, అధికార కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, భాజపా నుంచి లంకల దీపక్‌రెడ్డి బరిలోకి దిగగా ఆయా పార్టీలు అభ్యర్థుల విజయం కోసం అహరహం

వివరాలు 2లో..

# 100 మంది ఓటర్లకో నేత



- 7 పోలింగ్ కేంద్రాలకో రాష్ట్ర నాయకుడు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం, మంత్రుల సమావేశంలో కీలక నిర్ణయాలు
- రేపటి నుంచి మరోమారు రేవంత్ ప్రచారం!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రతి వందమంది ఓటర్ల బాధ్యతను ఒక్కో నేతకు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. వీరిపైన 7 లేదా 8 పోలింగ్ కేంద్రాలకొక రాష్ట్ర నాయకుడిని పర్యవేక్షకుడిగా నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎక్కడా ఏమరుపాటు వద్దని స్పష్టం చేశారని తెలిసింది.

వివరాలు 2లో..

## దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాజపాను విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు.

వివరాలు 2లో..

## పేదల ఇళ్లపైకే హైడ్రా బుల్డోజర్లు

### పెద్దల జోలికి ఎందుకు వెళ్లలేదో చెప్పాలి: కేటీఆర్



హైడ్రా బుల్డోజర్లు పేదల ఇళ్లను కూల్చేశాయని, ఎన్నో కుటుంబాలను వీధిన పడేశాయని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మరో 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందని, హైడ్రా కూల్చివేతలతో అన్యాయానికి గురైన బాధితులందరికీ

వివరాలు 2లో..

## డీఎంకే అఖిలపక్ష సమావేశానికి విజయ్ డుమ్మా...
## రాజకీయ నాటకం అంటూ ఫైర్

- డీఎంకే అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విజయ్
- ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగ విరుద్ధమని ఆరోపణ
- బీహార్ తరహాలో మైనారిటీ ఓట్లను తొలగించే ప్రమాదం ఉందన్న విజయ్
- అవినీతి నుంచి దృష్టి మళ్లించేందుకే డీఎంకే నాటకమని విమర్శ
- కేరళలా అసెంబ్లీలో తీర్మానం ఎందుకు చేయలేదని ప్రశ్న
- ఓటర్ల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్త ప్రచారం చేపడతామని ప్రకటన




తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (SIR)పై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా "రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెను ముప్పు" అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధృవీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ

వివరాలు 2లో..

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...
## సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్
- భారత నావికాదళానికి చెందిన CMS-03 ఉపగ్రహ ప్రయోగం సక్సెస్
- దేశంలోనే అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌గా గుర్తింపు
- సుమారు 4,400 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం
- నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో ప్రవేశపెట్టిన ఇస్రో



వివరాలు 2లో..

# రసవత్తరంగా ఉపఎన్నిక

- మొదటి పేజి తరువాయి

శ్రమిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు.. భారత రాష్ట్ర సమితి నుంచి కేటీఆర్, హరీశ్‌రావు ఇతర నేతలు.. భాజపా నుంచి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇతర నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. బస్తీల్లో ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు.

**ఎర్రగడ్డ, షేక్‌పేట, బోరబండల్లో మైనారిటీలు కీలకం**

ఎక్కువ ఓటర్లు ఉన్న రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ, షేక్‌పేట డివిజన్లే ప్రధానంగా అభ్యర్థి విజయాన్ని నిర్ణయించనున్నాయి. మైనారిటీ ఓటర్లు ఉన్న బోరబండకూ ప్రత్యేక స్థానం ఉంది. పేరుకే జూబ్లీహిల్స్ అయినప్పటికీ కాలనీలు, బస్తీలు, మురికివాడలే అధికం. రహ్మత్‌నగర్‌లో దాదాపు 70 వేల ఓట్లు ఉన్నట్లు అంచనా. గడిచిన శాసనసభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పోటీ పడ్డాయి. భారత రాష్ట్ర సమితి ముందు నిలిచింది. లోక్‌సభకు వచ్చేసరికి కాంగ్రెస్ పుంజుకుంది. ఎర్రగడ్డ, షేక్‌పేట, బోరబండల్లో మైనారిటీలు కీలకం. ఈ నియోజకవర్గం మొత్తంలో 1.10 లక్షలకు పైగా మైనారిటీ ఓటర్లు ఉంటారని పార్టీలు అంచనా వేస్తుండగా ఈ నాలుగు డివిజన్ల పరిధిలోనే ఎక్కువ మంది ఉన్నారు.

**బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి రావడంతో...**

ఈ ఉప ఎన్నికలో బీసీ ఓటు కూడా కీలకంగా మారింది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా బీసీల రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. దీంతో బీసీలు సంఘటితం అయ్యారని అంచనా వేస్తున్న పార్టీలు వారిని ఆకట్టుకునే ప్రణాళికలు రచిస్తున్నాయి. వెంగళరావునగర్, సోమాజిగూడ, యూసుఫ్‌గూడ ప్రాంతాల్లో పలు చేతివృత్తుల కాలనీలు ఉన్నాయి. గౌడలు, మున్నూరుకాపులు, యాదవులు తదితర బీసీ వర్గాల ఓట్లు ఉప ఎన్నికలో ప్రధానమవుతున్నాయి. క్రైస్తవ సంఘాల్లో కూడా బీసీలు ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీసీలు వివిధ పార్టీల కింద విస్తరించి ఉన్నారు. పార్టీల నాయకులు.. ఆయా సంఘాల నేతలను పిలిపించుకుని చర్చిస్తున్నారు. వెంగళరావునగర్‌తోపాటు సోమాజిగూడ డివిజన్‌లో గేటెడ్ కమ్యూనిటీలు, పెద్ద పెద్ద అపార్టుమెంట్లు ఉన్నాయి. వీటిలో ఒకేచోట పెద్ద సంఖ్యలో ఓటర్లు నివసిస్తున్నారు. దీంతో ఆయా సంఘాల వారితో కొందరు పార్టీ బాధ్యులు ఒప్పందాలు చేసుకుంటున్నారు. కొన్ని కాలనీలకు చెందిన ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతోనూ మాట్లాడుతున్నారు.

**ఎక్కడికక్కడ హామీలు గుప్పిస్తూ జోరుగా ప్రచారం**

ఓటర్లను ఆకర్షించడం ఒక ఎత్తు కాగా గత శాసనసభ, లోక్‌సభ, నగరపాలక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కడ ఆధిక్యత వచ్చిందన్నదానిపై నాయకులు దృష్టి పెడుతున్నారు. ప్రత్యర్థికి పోలయ్యే వాటిని కొల్లగొట్టడమే లక్ష్యం అని ఓ పార్టీకి చెందిన డివిజన్ ఇన్‌ఛార్జి పేర్కొన్నారు. షేక్‌పేటలో గత శాసనసభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి కన్నా కాంగ్రెస్‌కు ఎక్కువ ఆధిక్యత వచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లోనూ అంతే. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి ఓటెత్తారు. బోరబండ డివిజన్‌లో 65 వేల ఓట్లుండగా లోక్‌సభ ఎన్నికల్లో మినహా అన్ని ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితివైపే ఓటర్లు ఉన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్‌లో కార్మికులు ఎక్కువ. జీహెచ్‌ఎంసీ, గత శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు భారత రాష్ట్ర సమితివైపు ఉండగా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మొగ్గుచూపారు. యూసుఫ్‌గూడలో ఈ రెండు పార్టీలు నువ్వానేనా అన్నట్లు ఉంటూ వస్తున్నాయి. దీంతో ప్రత్యర్థి బలంగా ఉన్న కాలనీలు, బస్తీలపై నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఎక్కడికక్కడ స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలను తీరుస్తామంటూ హామీలు గుప్పిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, పార్కులు బాగు చేయడం, సంఘాలకు టెంటు సామగ్రి కొనివ్వడం లాంటి భరోసాలు ఉంటున్నాయి.

**జిల్లాల నుంచి కార్యకర్తలు**

నియోజకవర్గంలో 407 పోలింగ్ కేంద్రాల పరిధిలో 4.01 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి వంద మందిని ఒక పార్టీ, పది మంది ప్రత్యేక ఇన్‌ఛార్జులను మరొక పార్టీ, తగినంత మంది ప్రచారక్‌లను ఇంకో పార్టీ నియమించుకున్నాయి. ప్రధాన పార్టీలు ఇతర జిల్లాల నుంచి మెరికల్లాంటి కార్యకర్తలను తీసుకొస్తున్నాయి. వరంగల్, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి రెండు రోజులకు వంద మందిని ఓ పార్టీ ప్రచార బరిలోకి దింపుతోంది. మరోపార్టీ కీలక నేతను ఇన్‌ఛార్జిగా నియమించి ప్రతి వంద మంది ఓటర్లను కలిసేందుకు ఒక బృందాన్ని సిద్ధం చేసుకుంది. కొందరు అభ్యర్థులు ప్రచారానికి ఆటోలను, ద్విచక్రవాహనాలను అద్దెకు తీసుకుని నిత్యం ర్యాలీలు తీస్తున్నారు.

**వీధి వీధి తిరుగుతూ ఓటర్ల లెక్కలు...**

వీరిద్దరు ఎన్నికల సిబ్బంది కాదు. ఓ పార్టీ తరఫున వీధి వీధి తిరుగుతూ ఓటర్ల లెక్కలు తీస్తున్నారు. డిగ్రీ చదువుతున్న వీరికి.. రోజుకు ఐదు షీట్ల వివరాలను నమోదు చేయడం లక్ష్యం. ప్రతిఫలంగా రూ.500 ఇస్తున్నారని చెబుతున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న కుటుంబాల వివరాలేమిటి... వారంతా ఏ పార్టీ వైపు మొగ్గ చూపుతున్నారు... దొంగ ఓట్లు ఉన్నాయా.. చనిపోయిన వారెవరైనా జాబితాలో ఉన్నారా అంటూ ఆరా తీస్తున్నారు.

**డిజి ప్రచారం...**

పలు పార్టీలు సరికొత్త ప్రచారానికి తెరతీశాయి. డిజిటల్ తెరలు కూడళ్లలో ఆకర్షిస్తున్నాయి. రోడ్ షోలలో లేజర్ బీంలతో ప్రదర్శన ఉంటోంది. ఎల్‌ఈడీ స్క్రీన్లతో పార్టీ గుర్తులను ప్రదర్శిస్తున్నారు. సెన్సర్లు, లేజర్ బీంలతో పార్టీ గుర్తు, లయబద్ధమైన పాటలతో ఒక పార్టీ ఆకట్టుకుంటోంది. కొన్ని పార్టీలు ప్రత్యేకంగా సోషల్ మీడియా వార్ రూంలు నడిపిస్తున్నాయి. ప్రత్యర్థి లోపాలను అనుకూలంగా మార్చుకుంటున్నారు. కొందరు లేని మీడియా ఛానెళ్లు, పత్రికల పేర్లతో కంటెంట్‌ను సామాజిక మాధ్యమాలలో పోస్టు చేస్తూ తమను తికమకకు గురిచేస్తున్నారని ఓటర్లు చెబుతున్నారు.

## డీఎంకే అఖిలపక్ష సమావేశానికి విజయ్ దుమ్మా...

# రాజకీయ నాటకం అంటూ ఫైర్

-మొదటిపేజీ తరువాయి

ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు.డీఎంకే ప్రభుత్వంపై కూడా విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వారిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే ఈ అఖిలపక్ష సమావేశ నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. “ఈసీ నిర్ణయాన్ని నిజంగా వ్యతిరేకిస్తే, కేరళ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లుగా డీఎంకే ప్రభుత్వం ఎందుకు చేయలేదు? ఈ సమావేశం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆడుతున్న ఓ మోసపూరిత రాజకీయ నాటకం” అని ఆయన అభివర్ణించారు.పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం విజయ్ ఏడు కీలక సూచనలను కూడా ప్రతిపాదించారు. జాబితాలోని తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్చడం, వయస్సు-చిరునామా ధృవీకరణకు ఆధార్ కార్డును అంగీకరించడం, తుది జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజలకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగకుండా స్థానిక ప్రతినిధులు, స్వతంత్ర పరిశీలకులను భాగస్వాములను చేయాలని ఈసీని కోరారు.ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన విజయ్, నిజమైన ఓటర్లను తొలగించకుండా చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ప్రత్యేక శిబిరాలను పర్యవేక్షిస్తామని ప్రకటించారు. “ప్రజాస్వామ్యం,
హక్కులు, న్యాయం కోసం టీవీకే ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది” అని ఆయన పునరుద్ఘాటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా సవరణను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని తమిళనాడులోని పలు ఇతర రాజకీయ పార్టీలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో విజయ్ విమర్శలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# వరల్డ్ కప్ మనదే:

## ఫైనల్లో సౌతాఫ్రికాపై గ్రాండ్ విక్టరీ




భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. కోట్లాది మంది అభిమానుల ఆశలను నిజం చేస్తూ తొలిసారిగా ఐసీసీ మహిళల ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో షఫాలీ వర్మ అద్భుత ఇన్నింగ్స్‌కు, చివర్లో దీప్తి శర్మ ఆల్‌రౌండ్ ప్రదర్శన తోడవడంతో భారత్ జగజ్జేతగా నిలిచింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వీరోచిత సెంచరీ చేసినా, తన జట్టును గెలిపించలేకపోయింది.

ఈ మెగా ఫైనల్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్, ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు ఓపెనర్లు స్మృతి మంధన (45), షఫాలీ వర్మ (87) అద్భుతమైన శుభారంభం అందించారు. ముఖ్యంగా షఫాలీ తనదైన శైలిలో దూకుడుగా ఆడి కేవలం 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్లతో 87 పరుగులు చేసి భారీ స్కోరుకు పునాది వేసింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం జెమీమా రోడ్రిగ్స్ (24), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (20) త్వరగానే వెనుదిరిగినా, ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకుంది. చివరి ఓవర్లలో వికెట్ కీపర్ రిచా ఘోష్ (24 బంతుల్లో 34) మెరుపులు మెరిపించడంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగుల భారీ స్కోరు సాధించింది. సఫారీ బౌలర్లలో అయాబొంగా ఖాకా 3 వికెట్లు పడగొట్టింది.

299 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అయితే, కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఆమె మాత్రం అద్భుతమైన షాట్లతో భారత బౌలర్లపై ఒత్తిడి పెంచింది. కేవలం 98 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసుకుంది. అయితే, మిగతా బ్యాటర్ల నుంచి ఆమెకు సరైన సహకారం అందలేదు. సఫారీ ఇన్నింగ్స్‌లో అనెరీ డెర్క్‌సెన్ (35) మినహా ఎవరూ రాణించలేకపోయారు.

ఈ దశలో భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ బంతితో మ్యాజిక్ చేసింది. కీలకమైన వోల్వార్ట్ వికెట్‌తో సహా మొత్తం 5 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా పతనాన్ని శాసించింది. ఆమె అద్భుతమైన బౌలింగ్‌కు సఫారీ బ్యాటర్లు నిలవలేకపోయారు. దీప్తికి తోడుగా షఫాలీ వర్మ కూడా 2 కీలక వికెట్లు తీసి తన ఆల్‌రౌండ్ సత్తాను చాటింది. దీంతో దక్షిణాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా భారత అమ్మాయిలు 52 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని అందుకుని ప్రపంచకప్‌ను గర్వంగా ముద్దాడారు.2005, 2017 వన్డే వరల్డ్ కప్ లలో టీమిండియా అమ్మాయిలు ఫైనల్ చేరినా, కప్ దక్కించుకోలేకపోయారు. ఇప్పుడా లోటును తీర్చుతూ, చారిత్రక విజయం నమోదు చేశారు.

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

# సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం %జమీ%-03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ %బాఎవీ3-వీ%5 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు.నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన %బాఎవీ3-వీ%5 రాకెట్, %జమీ%-03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు.%+బూబూ-7=%గా కూడా పిలిచే ఈ %జమీ%-03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు.

సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

## బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ బిల్లు ప్రధాని మోదీ వల్లే సాధ్యం అవుతుందన్నారు. జనాభా గణనలో కులగణన కూడా చేపట్టాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఎన్డీయే ప్రభుత్వం మాత్రం సానుకూలంగా నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ వృత్తుల వారికి రాయితీ రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. సమావేశంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది ఓటర్లకో నేత

- మొదటి పేజి తరువాయి

ఆదివారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు సీఎం నివాసంలో విందుతో పాటు అంతర్గత సమావేశం ఏర్పాటుచేశారు. ఎంపీ మల్లు రవి కూడా దీనికి హాజరయ్యారు. ఉప ఎన్నికపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు పార్టీ ప్రచారం ఎక్కడ, ఎలా ఉంది.. డివిజన్ల వారీగా నేతల పనితీరు.. తదితర అంశాలపై సీఎం ఆరాతీశారు. ఏయే డివిజన్లలో రాష్ట్ర నేతలు ఎవరు ప్రచారం చేస్తున్నారు.. రోజూ ఎన్ని ఇళ్లకు వెళుతున్నారనే అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రతి రాష్ట్ర నాయకుడు 20 నుంచి 30 మంది అనుచరులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అడగాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని మంత్రులకు సీఎం సూచించినట్లు సమాచారం. గత ఏడాది కాలంలో ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే దాదాపు రూ.150 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు గణాంకాలతో సీఎం వారికి వివరించినట్లు తెలుస్తోంది. ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి చెందిన ఎమ్మెల్యే గోపీనాథ్ ఉన్నప్పటికీ ఎలాంటి వివక్ష చూపకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న సమాచారాన్ని అట్టడుగుస్థాయి ఓటర్లకు చెప్పాలని నిర్ణయించారని తెలుస్తోంది.ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు డివిజన్ల బాధ్యతలతో పాటు, పోలింగ్ కేంద్రాలవారీగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు నేతలు తెలిపారు. మంగళవారం నుంచి ముఖ్యమంత్రి మరోమారు ప్రచారం చేయనున్నారని పార్టీ వర్గాలు వివరించాయి. మంత్రులంతా ఈ నెల 9న ప్రచార గడువు ముగిసేవరకూ నగరంలోనే ఉండాలని, ప్రతిరోజూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరిగి ప్రచారం చేయాలని మీనాక్షి సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఈ ఉప ఎన్నికలో గెలుపు అత్యంత ముఖ్యమని ఏఐసీసీ భావిస్తోందని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌ఛార్జులుగా ఉన్న మంత్రుల పనితీరుపై ఆరాతీసి మరిన్ని సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారానికి దీటుగా కాంగ్రెస్ ప్రచారం సాగించేలా ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేసేలా మంత్రులు పర్యవేక్షించాలని నిర్ణయించారు. మంత్రి సీతక్క వ్యక్తిగత కారణాల వల్ల ఈ సమావేశానికి రాలేదు. మిగిలిన మంత్రులందరూ హాజరై పార్టీ విజయానికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు వివరించాయి. పోలింగ్ కేంద్రాల వారీగా పనిచేయాల్సిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర ముఖ్యనేతలు రోజువారీ ప్రచారం ఎలా ఉందనేది కూడా పర్యవేక్షించి పీసీసీకి వివరాలు పంపాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎక్కడైనా ప్రచారంలో వెనుకబడితే పీసీసీ సమన్వయం చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు వివరించాయి.

## దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి:

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్‌కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సన్న
బియ్యం పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని, రాష్ట్రం వాటా కిలోకు కేవలం రూ.15 మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఒకే ఒక్క పథకం ‘ఉచిత బస్సు’ మాత్రమేనని చెప్పారు.

“సన్న బియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. సీఎంకు దమ్ముంటే బియ్యం పథకం ఆపిచూడండి. బియ్యంపై కేజీకి కేంద్రం రూ.42 ఇస్తోంది. రాష్ట్రం వాటా రూ.15 మాత్రమే. సన్న బియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పథకం అమలు చేస్తున్నాం. సీఎం వ్యాఖ్యలపై భాజపా తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఓటు వెయ్యకపోతే పథకం ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకం” అని కిషన్‌రెడ్డి అన్నారు.

# శ్రీ శ్రీ మత్స్యగిరి గుట్ట స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు .

- ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. శ్రీ శ్రీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త ఈతప రాములు మీడియాతో మాట్లాడుతూ. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా 3న ఉదయం 11గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, జరుపబడునని, 4న సుదర్శన నారసింహ ఇష్టి, 5న చక్రతీర్థం, గరుడ వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నామని వేలాది మంది భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులు అతిరథ మహానులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కల్యాణ మహోత్సవం లో పాల్గొంటారని. అధిక సంఖ్యలో భక్తులు మండలం పరిధిలోని ప్రజలు పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకను విజయవంతం చేయాలని మీడియా ద్వారా మత్స్యగిరి గుట్ట ధర్మకర్త ఈ తాప రాములు కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుడ్ బాల్ జట్టుకు ఎంపికైన దొడ్డిపట్ల పునీత్....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 02,**
ఆర్కె షాపింగ్ మాల్ అధినేత దొడ్డిపట్ల సత్య లింగం మనవడు, భద్రాచల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ తనయుడు దొడ్డిపట్ల పునీత్ జిల్లా అండర్ 14 ఫుడ్ బాల్ టీమ్ కు ఎంపికయ్యారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 400 మంది క్రీడాకారులు ఈ ఎంపికలో పాల్గొనగా, తుదిజెట్టుగా 16 మందిని సెలెక్టర్లు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన 16 మందిలో భద్రాచలం ప్రాంతం నుంచి దొడ్డిపట్ల పునీత్ ఎంపిక కావటం భద్రాచలం వాసులు, క్రీడాకారులు క్రీడా అభిమానులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. వికారాబాద్ కేంద్రంగా జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి ఫుడ్ బాల్ పోటీలలో దొడ్డిపట్ల పునీత్ మంచి ప్రతిభ కనబరచాలని భద్రాచల ప్రాంతవాసులందరూ కోరుకుంటున్నారు.ద

# సామినేని రామారావు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.:



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో ఇటీవల రాష్ట్ర నాయకులు సిపిఎం మాజీ సర్పంచ్ సామినేని రామారావు ని అతి కిరాతకంగా దుండగులు హత్య చేయడం జరిగింది. చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ద్వారా సమాచారం తెలుసుకున్న ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదివారం సామినేని రామారావు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబం మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని, సామినేని రామారావు ను హత్య చేసిన దుండగులను వెంటనే విచారణ జరిపి ఆ దుండగులకి చట్ట ప్రకారం తగిన శిక్ష పడాలని వారు మాట్లాడటం జరిగింది. సామినేని రామారావు కుటుంబానికి ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని వారు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత్రలపాడు బూత్ అధ్యక్షులు బొర్రా శ్రీను, జిల్లా నాయకులు, మందడపు సుబ్బారావు,జిల్లా కార్యదర్శి రావిశెట్టి నాగేశ్వరరావు,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, దుద్దుకూరు కార్తీక్,నెల్లూరి బెనర్జీ,మండల ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బక్క సత్తిమూర్తి, చింతాల కృష్ణ, సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు,అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, కొండ ఎంకన్న, వేముల ఎల్లయ్య, సిద్ధార్థ,రావులపల్లి కృష్ణా తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి ఉచిత శిబిరం

**నవంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట:**మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి – లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ప్రారంభం,
తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, “మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే. దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత” అన్నారు. సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప్ కొనసాగుతుండగా, ప్రతి ఆదివారం ప్రత్యేక “మేఘా క్యాంప్” నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.
ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ, “మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి. ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది” అని వివరించారు.
డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ, “అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు. గ్లూకోజ్ మన



కండరాలకు ప్రధాన ఇంధనం” అని అన్నారు.
లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ, “ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్‌ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది. అందువల్ల దాని సక్రమ ఉత్పత్తి అత్యంత కీలకం” అన్నారు.
లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ మాట్లాడుతూ, “మధుమేహం కనిపించని వ్యాధి అయినా దాని ప్రభావం విస్తారమైనది. మానసిక ప్రశాంతత, వ్యాయామం, సమయపాలన ద్వారా దీనిని నియంత్రించవచ్చు. ఉచిత షుగర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి” అని సూచించారు.
ఈ కార్యక్రమంలో లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ తాడూరు కృష్ణా రెడ్డి, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, డాక్టర్ సింధు, కొక్కొండ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిధుల దుర్వినియోగం...... ఇదిగో సాక్ష్యం......!



- ప్రజల సొమ్ముతో రియల్ ఎస్టేట్ లకు రోడ్లు......
- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి...
- నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి.....
- సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు....
- జనావాసాలు లేని సిసి రోడ్ల వద్ద సిపిఐఎం ఆందోళన.....!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), నవంబర్ 02,** ప్రజాధనాన్ని వృధా చేస్తూ జనావాసాలు లేని చోట సిసి రోడ్లను నిర్మిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే ప్రభుత్వ అధికారుల తీరుని నిరసిస్తూ నిధుల దుర్వినియోగాన్ని సిపిఐఎం సాక్షాలతో రుజువు చేస్తుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి స్పష్టం చేశారు. గత నెలలో సిపిఐఎం చేపట్టిన పాదయాత్రలో పాదయాత్రలో వెలికి తీసిన విధుల దుర్వినియోగంపై గత నెల 31 తారీఖున గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిర్వహించిన ఆందోళన సందర్భంగా గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై సిపిఎం చేసిన ఆరోపణలను రుజువు చేస్తూ ఆదివారం అశోక్ నగర్ కొత్త కాలనీ ఇండస్ట్రీ ఏరియా లో కనీస నివాస గృహాలు కాదు కదా కనీసం ప్రజలు సంచరించని ప్రాంతంలో సుమారు 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ 40 ఏళ్ళ క్రితం ఏర్పడ్డ కొత్త కాలనీలో అనేక వీధులలో సిసి రోడ్లు కాదు కదా సైడ్ రైలు కూడా లేకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల నివాస ప్రాంతంలో అభివృద్ధి చేయకుండా ఎవరి స్వార్థం ప్రయోజనాల కోసం జామాయిల్ తోటలో సిమెంట్ రోడ్డు నిర్మించారో ప్రభుత్వ అధికారులు చెప్పాలని అన్నారు. ప్రజల అవసరాల కోసం అభివృద్ధి జరగాలి తప్ప రాజకీయ నాయకుల వ్యాపారాల కోసం ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తుంటే సిపిఐఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజల ఓట్లతో గెలిచిన ఎంపీ ఎమ్మెల్యేలు ప్రజా సంక్షేమం మర్చిపోవటం దారుణమని ఇకనైనా ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేయాలని కోరారు.

**నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి......!**

సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు

జనావా అసలు లేనిచోట సిసి రోడ్ల నిర్మిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటంపై విచారణ చేపట్టాలని సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డిమాండ్ చేశారు. సిపిఎం చేపట్టిన ఆందోళనలో ఆయన మాట్లాడుతూనిధుల దుర్వినియోగంపై పంచాయతీ ఈవోని ప్రశ్నిస్తే తమకు సంబంధం లేదని ఎంపీ ఎమ్మెల్యే గ్రాంట్ ల నుండి నిర్మించిన రోడ్లన్నీ చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఏ ప్రజాప్రతినిధి నిధులైన తిరుమనం చేయాల్సింది గ్రామపంచాయతీ అధికారులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై స్పందించని ప్రభుత్వ అధికారులు ప్రజల సొమ్ముతో రాజకీయ నాయకులకు లబ్ధి చేకూర్చే పనులు చేయటం ఏమిటని అన్నారు. పట్టణంలోని శాంతినగర్ శివారు ప్రాంతంలో జన సంచారం లేని చోట పది లక్షల రూపాయల సీసీ రోడ్డు నిర్మించారని కొత్త కాలనీ జామాలి తోటలో కూడా 20 లక్షల రూపాయల నిధుల దుర్వినియోగం జరిగిందని వీటిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు కుంజా శ్రీను , నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ శాఖ కార్యదర్శిలు గోవర్ధన ఝాన్సీ చెన్నూరి వెంకటరమణ ఎర్రం శెట్టి పూర్ణిమ నాయకులు దారిశెట్టి సతీష్ బాబు కర్నాటి రామాంజనేయులు అన్నం వెంకట్ రవీంద్ర కళావతి హైమావతి సరోజినీ జానకమ్మ రమణ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నవంబర్ 02 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో 2000, – 2001 కి సంబంధించిన చేగుంట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాని ఘనంగా నిర్వహించారు, 25 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు ఒకరికొకరు ఆ లింగనం చేసుకుంటూ వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు, అనంతరం విద్యాబోధన నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటామని దీంతోపాటు మండలంలో సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు వారు తెలిపారు, 2000–2001 బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులమంతా కూడా ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా ఒకరికొకరం తెలుపుకొని ఇబ్బందులు తొలగించుకుంటూ ఏవైనా సమస్యలను వస్తే కూడా వాటిని పరిష్కరించుకునేందుకు ప్రతి ఒక్కరం కలిసిమెలిసి ఉంటూ ముందుకు సాగాలని వారు కోరారు, చిన్ననాటి జ్ఞాపకాల గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు స్వార్థం లేనిది ఆపదలో గుర్తుకు వచ్చేది ఒక స్నేహమేనని స్నేహానికి ఉన్న విలువ మరి ఏ దానికి లేదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థుల కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు

# నూతన వరుడుని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**బోనకల్లు రోడ్డు యం. యం. ఆర్. ఫంక్షన్ హాల్ నందు తాళ్లూరి (నారాయణ లేటు.)– పద్మ మనవడు, వాసిరెడ్డి రాంబాబు–రాధ దంపతుల కుమారుడు సాయిరాం వివాహ కార్యక్రమానికి హాజరై..ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో... మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి రమేష్, తోటకూరి సైదేశ్వరరావు, మండేపూడి కిషన్ రావు, తోటకూరి హరీష్, బండారుపల్లి మురళి, కూచిపూడి బాలు, కోలేటి రామచంద్రరావు, నరేష్. తదితరులు పాల్గొన్నారు.



# రమ్య రెడ్డి లగ్న మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన మడుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మడుపల్లి గ్రామంలో బట్టి విక్రమార్క మల్లు శిష్యులు మా మిత్రులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఏకైక కుమార్తె రమ్య రెడ్డి లగ్న మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించిన మడుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిల్లి మోయిస్, అలి బెన్, చింతల రాము, చింతల బుజ్జి, నల్లబోతుల కృష్ణ, జితేంద్ర మరియు గ్రామ మహిళా కాంగ్రెస్ నాయకులు

# వెంకటమ్మ చిత్రపటానికి నివాళులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అడపా వెంకటమ్మ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అడపా వెంకటేశ్వర్లు, అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు నన్నక అప్పారావు ,అంబటి సత్యనారాయణ, తోటకూరి నాగేశ్వరరావు ,అయినాల నాగేశ్వరరావు, అడపా రఘు, అంబటి రాజేష్ ,సూరపనేని సురేష్ బాబు ,సూరపనేని మాధురి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వచనాలు.





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల వ్యవసాయ అధికారిని ఎస్ మానస పెండ్లి సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో మతికేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, కొండపల్లి శేఖర్ రెడ్డి ,కన్నెబోయిన గోపి,
మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆలస్యం బసవయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి బి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

- సామినేని రామారావుది ముమ్మాటికి రాజకీయ హత్యే..
- నిందితులను ఎందుకు విచారించటం లేదు, ఎందుకు అరెస్టు చేయటం లేదు
- పోలీసులు విచారణ పేరుతో రామారావు కుటుంబ సభ్యులను వేధిస్తున్నారు
- మాకు డిప్యూటీ సీఎం అండ ఉందని కాంగ్రెస్ నాయకులే అంటున్నారు
- డిప్యూటీ సీఎం అండ ఉందని సిపిఎం అనటం లేదు
- రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయాలి
- కాంగ్రెస్ నాయకులు గ్రామం నుంచి రాష్ట్రం వరకు తప్పుడు ప్రచారానికి దిగారు



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ రాష్ట్ర నాయకులు సామినేని రామారావుది ముమ్మాటికి రాజకీయ హత్యేనని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామినేని రామారావుని రాజకీయ కారణాలతోనే కాంగ్రెస్ గుండాలు హత్య చేశారని స్పష్టం చేశారు. సామినేని రామారావు భార్య స్వరాజ్యం తన భర్తను కాంగ్రెస్ కు చెందిన వారే హత్య చేశారని తాను హత్య చేసేటప్పుడు స్వయంగా చూశానని పేర్లతో సహా పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారిపై ఎటువంటి విచారణ చేయకుండా, అరెస్టు చేయకుండా కేవలం రామారావు కుటుంబ సభ్యులను విచారణ పేరుతో పోలీసులు వేధింపులకు ఎందుకు గురి చేస్తున్నారో పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్య తర్వాత ఆ కుటుంబం తీవ్ర బాధలో ఉండగా పదేపదే కుటుంబ సభ్యులను పోలీసులు విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమకు డిప్యూటీ సీఎం అండ ఉందని రామారావు హంతకులే ప్రచారం చేసుకుంటున్నారని, సిపిఎం ప్రచారం చేయటం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కాంగ్రెస్ నాయకులు సామినేని రామారావు హత్యపై పదే పదే తప్పుడు ప్రచారం ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు పదేపదే తప్పుడు ప్రచారం చేయవలసిన అవసరం ఏమొచ్చిందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రామారావు హత్య జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రామారావు హత్యను ఖండిస్తూ హైదరాబాదులో ప్రకటన చేయటంలో అసలు విషయం దాగి ఉందన్నారు. ఆ వెంటనే గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం పెట్టి తప్పుడు ప్రచారం ఎందుకు చేయవలసిన అవసరం ఏమొచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదులో పేర్కొన్న వారిని పోలీసులు ఎందుకు విచారణ చేయటం లేదో జరుగుతున్న పరిణామాలు బట్టి తమక స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. రామారావు హత్యను పక్కదారి పట్టించేందుకు పోలీసుల విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే పోలీసులు రామారావు కుటుంబాన్ని విచారణ అంటూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు పదేపదే రామారావు హత్య ఆస్తి తగాదాల, కుటుంబ గొడవల వలన జరిగిందని ఎందుకు ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు.పోలీసులు కూడా అదేవిధంగా విచారణ కొనసాగిస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు, పోలీసులు కలిసి రామారావు హత్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సామినేని రామారావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని కాంగ్రెస్ నాయకులు పదేపదే ఓ మీడియా సంస్థ ద్వారా తప్పుడు కథనాలు వ్రాయిస్తున్నారని విమర్శించారు. సామినేని రామారావు రాజకీయాలలో చాలా చురుకుగా, కీలకంగా వ్యవహరిస్తున్నాడని ఆయన స్పష్టం చేశారు. పాతర్లపాడు గ్రామంలో సామినేని రామారావు సిపిఎం కు అత్యంత ప్రధాన నాయకుడు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టే విక్రమార్క హంతకులకు అండగా ఉంటున్నాడనే అనుమానాలు జరుగుతున్న పరిణామాల బట్టి అవుతుందన్నారు. డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లుగా పోలీసులు విచారణ నిర్వహిస్తే సిపిఎం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.
నిందితుల ఫోన్లను పోలీసులు నేటి వరకు ఎందుకు స్వాధీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారేమైనా దేశము విడిచి పారిపోయారా అంటూ పోలీసులను ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల, వారి ప్రోత్సాహం, సహకారంతోనే రామారావు ని హత్య చేశారని ఆయన స్పష్టం చేశారు. రామారావు హత్య కంటే ప్రమాదకరంగా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారానికి దిగారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించకుండా, అనుమానితులను, నిందితులను విచారించి, అరెస్టు చేయకుండా కేసును తప్పుదారి పట్టించాలని ప్రయత్నం చేస్తే సిపిఎం అవసరమైతే జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొన్నం వెంకటేశ్వరరావు మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు తోటకూరి వెంకట నరసయ్య బల్లి వీరయ్య గడ్డం కోటేశ్వరరావు దేశ బోయిన ఉపేందర్ ఆలస్యం రవి కాటబత్తిని వీరబాబు లింగం కోటి కిలారు కిరణ్ నన్నక కృష్ణమూర్తి వాకా సీతారామరెడ్డి చంద్రరావు గడ్డం మద్దిని బసవయ్య రమణ తదితరులు పాల్గొన్నారు

# నవ సమాజ నిర్మాణం లో యువజనులే కీలకం..



**11యేండ్ల బీజేపీ పాలనలో పెరిగిన తిరోగమన భావాలు...**

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 2.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో
-కేరళ మోడల్ దేశానికి ఆదర్శం
-కేరళ మాదిరిగా అత్యంత పేదరికం లేని రాష్ట్రంగా ప్రకటించే సత్తా మిగతా ప్రభుత్వాలకు ఉన్నదా..?
కమ్యూనిస్ట్ లను అదరిస్తున్న కేరళ ప్రజలకు జేజేలు
-మతం మత్తు మందు లాంటిది,మత రాజకీయాలు అభివృద్ధికి ఆటంకం...
ఎండి. జహంగీర్
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు
పేదరికం లేకుండా నిర్మూలించగలిగిన కేరళ కమ్యూనిస్టుల పాలన దేశానికి ఆదర్శంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు ఆదివారం రోజున వలిగొండ మండల కేంద్రంలో శివశక్తి మినీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి యువ కమ్యూనిస్టుల సమావేశం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో సిపిఎం ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే పేదరికం లేకుండా నిర్మూలించిన ఏకైక రాష్ట్రమని నేడు దేశానికి కమ్యూనిస్టుల పరిపాలన మోడల్ గా మారిందని అన్నారు దేశంలో 11యేండ్ల బీజేపీ పాలనలో పెరిగిన మతోన్మాద,పెట్టుబడి దారి,తిరోగమన భావాలు దేశ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులు గురిచేస్తున్న ఈ సమయంలో కారు చీకటిలో కాంతిరేఖ లాగా వామపక్ష
-కేరళ ప్రభుత్వం మోడల్ దేశానికి ఆదర్శంగా మారిందని అన్నారు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాల్లో పేదరికం లేని రాష్ట్రాలుగా ప్రకటించే దమ్ము సత్తా ఉందా అని ప్రశ్నించారు ఇది కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే సాధ్యమవుతుందని ఆయన అన్నారు

సామ్రాజ్యవాదానికి పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా ఇప్పటికే అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు అధికారాన్ని కావాలని ప్రజలు కోరుకుంటున్న తరుణంలో దేశంలోనే అవినీతి రహిత రాష్ట్రంగా పేదరికం నిరుద్యోగం లేని రాష్ట్రంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నడుస్తున్న కేరళ ప్రభుత్వం నిలవడం ప్రజలందరూ హర్షించదగ్గ విషయమని అన్నారు

దేశంలో బిజెపి మతోన్మాద విధానాలను అనుసరిస్తూ యువతను మత రాజకీయాలకు పాల్పడే విధంగా రెచ్చగొడుతున్న ఉన్మాద చర్యలు ప్రజలు గుర్తించాలన్నారు మతం మత్తు లాంటిదని మత రాజకీయాలు అభివృద్ధికి ఆటంకంగా మారుతాయన్నారు నవ సమాజం నిర్మాణంలో యువత పాత్ర కీలకమైందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక చర్యలను అర్థం చేసుకొని వాటిని నిర్మూలించేందుకు ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యం కావలసిన బాధ్యత కర్తవ్యాన్ని గుర్తు చేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యలో మత జోక్యాన్ని పెంచి భవిష్యత్ తరాలకు విద్యావేత్తలను అందించకుండా మత ఉన్మాదాన్ని పెంచి పోషిస్తుందని యువత శక్తిని నిర్వీర్యం చేసి ప్రశ్నించే తత్వాన్ని లేకుండా కుట్రలు చేస్తుందన్నారు యువతీ యువకులు కుల మత రాజకీయాలను నిర్మూలించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు గణపతి రెడ్డి,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి, మైసొల్ల నరేందర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్,దుబ్బ లింగం, కళ్లెం సుదర్శన్ రెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యారాణి, పిఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి,మండల అధ్యక్షులు రుద్రపల్లి రామలింగం,జిల్లా నాయకులు కొమ్ము స్వామి, ప్రజా సంఘాల నాయకులు సిర్పంగి స్వప్న,వడ్డెమాను మధు,ఆకుల రాజు,బొడ్డు శంకర్,ఆవనగంటి గణేష్, వేముల జ్యోతి బస్, భువనగిరి సాయి, మారబోయిన ప్రశాంత్, దండు వేణు, తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం ఆధ్వర్యంలో లాటరీ ద్వారా తాటి చెట్లు నుపంచుకున్న గీత కార్మికులు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.బోనకల్ మండలం ఆళ్ల పాడు గ్రామంలోని గీత కార్మిక సభ్యుల సంఘ సమావేశం లో ఆళ్లపాడు గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం ఆధ్వర్యంలో గీత కార్మిక సభ్యులంతా లాటరీ ద్వారా ఆళ్ల పాడు గ్రామ రెవెన్యూ పరిధిలో గల తాటి చెట్లను గీత కార్మికుల పంచుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గీత కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సేఫ్టీ కిట్లను అందజేస్తుందని అదేవిధంగా గీత కార్మికులకు రావలసిన ఎక్స్గ్రేషియా పెంచడం జరిగిందని అదేవిధంగా ఖమ్మం లో గీత కార్మికుల సంక్షేమ భవన్ నిర్మించడం జరుగుతుందని రానున్న రోజుల్లో పెన్షన్ పెంపుదల అర్హత కలిగిన సభ్యులకు కొత్త సభ్యత్వాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుడిద రామారావు తోట వెంకన్న బొమ్మగాని సాంబయ్య కందుల శ్రీను మంద తిరుపతి అరవపల్లి శ్రీను



మరీదు వేణు మరీదు గోపిరాజు మరీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదంగా మారిన కరెంటు పోలు తీగలు .

మామిడి సత్తిరెడ్డి సమాచారం మేరకు సరి చేసిన ఏ ఈ.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో వర్షాల కారనంగా కోట బురుజు కులడంతో కరెంట్ పోల్ కులిపోవడం కరెంట్ తీగలు తెగి పడడం జరిగింది .విషయం తెలుసుకున్న అధికారులు %రాజు% .నర్సింహ ఎల్వర్ కిరణ్ రెడ్డి మామిడి సత్తిరెడ్డి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి .గ్రామ పెద్దల సహకారం తో మల్లి పునరుద్ధరించడం జరిగింది.

# మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయం ని తగలబెట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు..

- ఇది చాలా దుర్మార్గమైన చర్య తీవ్రంగా ఖండించిన లింగాల కమల్ రాజు
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.భద్రాది కొత్తగూడెం జిల్లా. మణుగూరు పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిపై మధిర నియోజక వర్గ ఇన్చార్జి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు.

# గుర్తు తెలియని వృద్ధుని శవం లభ్యం



నవంబర్ 02 (సికే న్యూస్) చేగుంట : చేగుంట మండల పరిదిలోని వడియారం గ్రామ శివారులో జాతీయ రహదారి 44 బైపాస్ వద్ద ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి ( 50 )శవము సాయంత్రం ఐదు గంటలకు కనుగొనబడినది చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు, అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు, ఇతన్ని ఎవరైనా గుర్తుపట్టితే స్థానిక పోలీస్ స్టేషన్ లొ తెలుపాలని కోరారు,

# శవ రాజకీయాలకు చిరునామాగా వైసీపీ మారింది ఎంవి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, (సికే న్యూస్)నవంబర్ 02:కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరం అని,నాలుగు నెలల క్రితం ప్రారంభించిన ఆలయంలో జరిగిన సంఘటన కి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు అని వీఎంఆర్డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ప్రమాదం పై చైర్మన్ స్పందిస్తూ ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు స్పందిస్తూ అందరూ వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం నుంచి కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సంఘటన పై సమీక్షించి, అధికారులకు, మంత్రులకు తగిన సూచనలు చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి వర్యులు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, హోం మంత్రి అనిత, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్ వంటి వారితో పాటు ఎమ్మెల్యే లు, ఎంపి తదితరులు సంఘటన జరిగిన ప్రదేశానికి వచ్చి ప్రమాద ఘటన వివరాలు తెలుసుకోవటంతో పాటు సహాయక చర్యలు చేపట్టారు. ఇది కూటమి నాయకులకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. తుఫాను ప్రభావ సమయంలో కూటమి ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటంతో వైసిపి నాయకులకు ఏమి చేయాలో తెలియక, కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాదశాతు జరిగిన సంఘటన తో అవకాశంగా తీసుకున్న వైసీపీ నేతలు శవ రాజకీయాలు చేసేందుకు ముందుకు వచ్చి, నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. గతంలో కూడా మృత దేహాలను పట్టుకొని రాజకీయాలకు తెరతీశారు. బస్ ప్రమాదం, మత సంఘర్షణలు జరిగిన సమయంలో వైసీపీ నేతలు చూసిన శవ రాజకీయాలు రాష్ట్ర ప్రజలు అందరూ చూసారని, వీరి ప్రవర్తన పై ప్రజలు సైతం చీదరించుకున్నారని, ఐనా వీరిలో మార్పు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం పై ఉన్న అక్కసుతో వైసీపీ నేతలు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజంగా కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు ఉంటే వైసీపీ నేత పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన రెడ్డి అసెంబ్లీ కి వచ్చి ప్రజా సమస్యల పై మాట్లాడాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సవాల్ విసిరారు.

# వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శనం చేసుకున్న డీజీపీ దంపతులకు





సింహాచలం సి కే న్యూస్ , నవంబర్ 02: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా దంపతులు ఆదివారం సాయంకాలం సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డీజేపీ దంపతులకు దేవస్థానం అధికారులు వారికి సంప్రదాయ పద్ధతిలో అత్యంత ఘనంగా స్వాగతం పలికి, ఆలయ మర్యాదలు నిర్వహించారు. రాష్ట్ర పోలీసు విభాగ అధిపతి హెూదాలో విచ్చేసిన హరీష్ కుమార్ గుప్తా దంపతులకు ఆలయ అధికారులు, వేద పండితులు ఆలయ ప్రాంగణంలో సాదర స్వాగతం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, పర్యవేక్షణ అధికారి కే వెంకటేశ్వర రావు వారిని పూలమాలలతో గౌరవించారు. పండితుల వేదఘోషల మధ్య సంప్రదాయ మంగళవాయిద్యాలతో డీజీపీ దంపతులను ఆలయ లోపలికి తీసుకువెళ్లారు. తదనంతరం, హరీష్ కుమార్ గుప్తా దంపతులు ముందుగా భక్తుల పాలిట కొంగుబంగారంగా భావించే కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం బేడ మండపం చుట్టూ భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రదక్షిణ చేశారు. ప్రధాన ఆలయంలో స్వామివారి మూలవిరాట్ సన్నిధిలో వారికి ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వేద పండితులు దంపతులకు వేద మంత్రాల నడుమ వేదాశీర్వచనములు అందజేశారు. ఈ సందర్భంగా, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం వారికి స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాలను అందజేశారు. పోలీసు విభాగం రాష్ట్ర ప్రజల భద్రతకు, శాంతి భద్రతా పరి రక్షణకు చేస్తున్న కృషి అభినందనీయం. స్వామివారి కటాక్షం ఎల్లప్పుడూ వారి కుటుంబం పై, రాష్ట్ర పోలీసు విభాగం పై ఉండాలని స్వామి వారి ఆలయ అర్చక స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ డీసీపీ కింజరపు ప్రభాకర్, ఏ సీ పీ పృథ్వీరాజ్, గోపాలపట్నం సీఐ సన్యాసి నాయుడు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు తీరేలా పనుల ప్రణాళికల్ని సిద్ధం చేయండి






- ఎంపీడీఓలు, మున్సిపల్ అధికారులకు పరిటాల శ్రీరామ్ సూచన.
- 15 వ ఆర్థిక సంఘం నిధుల పై అధికారులతో సమావేశం.

అనంతపురం, సి కే న్యూస్ నవంబర్ 02:ప్రజల ఇబ్బందులు తీరేలా, అలాగే గ్రామాలు, కాలనీల్లో సమస్యలు పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అధికారులకు సూచించారు. 15 వ ఆర్థిక సంఘం నిధుల విడుదలైన నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలోని తాడిమర్రి, బత్తలపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ ఎంపీడీఓలు, ధర్మవరం మున్సిపల్ కమిషనర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ధర్మవరం లోని శ్రీరామ్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మండల, పట్టణ టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మండలానికి ఎంత మేర నిధులు రావచ్చు. వాటితో ఎలాంటి పనులు చేయబోతున్నారన్న అంశాల గురించి చర్చించారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం నిర్వహించి నప్పుడు ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో గ్రామాల్లో తాగునీరు, స్మశాన వాటికలు, డ్రైనేజీలు, రోడ్లు వంటివి ఉన్నాయన్నారు. ముందుగా వీటికి ప్రాధాన్యత ఇస్తూ పనుల రూపకల్పన చేయాలని అధికారులకు శ్రీరామ్ సూచించారు. ప్రాధాన్యత వారిగా పనులు చేపట్టాలన్నారు. ధర్మవరం పట్టణం లోని అన్ని వార్డుల్లో సమస్యలు చెప్పారని, వాటి పై దృష్టి సారించాలని కమిషనర్ తో అన్నారు. ముందుగా గ్రామాలు, కాలనీలను ఒకసారి పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

# కింజరపు ఎర్రంనాయుడు కి ఘన నివాళులు అర్పించిన కూన రవి





ఆముదాలవలస, సి కే న్యూస్ నవంబర్ 02: నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ మాజీ కేంద్ర మంత్రి కింజరపు ఎర్రంనాయుడు 13 వ వర్ధంతి సందర్భంగా నిమ్మాడ లోని వారి స్వగృహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలో ఎర్రంనాయుడు చూపిన అంకిత భావం, నాయకత్వం స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడని రవి కుమార్ పేర్కొన్నారు. ఎర్రంనాయుడు సేవలను స్మరించు కుంటూ, ప్రజల అభ్యున్నతికి ఆయన చూపిన దారిలో తాము కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సర్వసభ్య సభ సమావేశం



అనకాపల్లి, సి కే న్యూస్ నవంబర్ 02:కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆలయ నూతన అధ్యక్షులుగా వుప్పల రవిరామ్ జవహార్, ఉపాధ్యక్షులు గ్రంధి శేష్ కుమార్, కార్యదర్శిగా శ్రీధరాల సోమరాజు, జాయింట్ సెక్రెటరీ తాటికొండ నూకయ్య శెట్టి, కోశాధికారిగా కడిమిశెట్టి అచ్యుత రామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గా గ్రంధి వీవీఎస్ మాణిక్యం వీరితోపాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులుగా చేత ఆలయ మాజీ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఆలయంలో జరుగు ఉత్సవాల్లో కూడా ఘనంగా నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

# ఘనంగా భగీరథి అమ్మవారి నెల పండుగ

అచ్చుతాపురం, సి కే న్యూస్ నవంబర్ 02: మండలం లోని హెచ్.అందలాపల్లి గ్రామ కొండ పై వెలసిన భగీరథి అమ్మవారి నెల పండుగ విజయోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తి వాతావరణంలో 101 పైగా భక్తులు ఘటములతో ఊరేగింపుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భగీరథి భవాని కోలాట మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం జరిగిన అన్నప్రసాదం కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పండుగ విజయవంతం కావడంలో సహకరించిన దాతలందరికీ గ్రామ ఉత్సవ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ఇది కూటమి కక్ష సాధింపు చర్య

- మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ పై వైసిపి శ్రేణులు



విజయవాడ, సి కే న్యూస్ నవంబర్ 02: నకిలీ మద్యం తయారీ కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ పూర్తిగా అక్రమం, ఇది కేవలం కక్ష సాధింపు చర్యగా వైసీపీ నేతలు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, మేరుగు నాగార్జున, పేర్ని వెంకట్రామయ్య (నాని), అంబటి రాంబాబు, కురసాల కన్నబాబు, మార్గాని భరత్, టీజేఆర్ సుధాకర్ బాబు, జోగి రాజీవ్ తీవ్రంగా ఖండించారు. కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ ను దురుద్దేశం తోనే ఇరికించారన్నారు. ఈ కేసులో కస్టడీలో ఉన్న ఏ-1 నిందితుడు జనార్ధన్ రావు ద్వారా జోగి రమేష్ పేరు చెప్పించారన్నారు. కల్తీ మద్యం తయారు చేస్తూ టీడీపీ నాయకులు అడ్డంగా దొరికిపోవడంతో, ఆ బురదను తమకు అంటించేందు కుట్ర చేస్తున్నారన్నారు. కల్తీ మద్యం కేసులో సీబీఐ దర్యాప్తు కోరిన జోగి రమేష్, దాని పై హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే జోగి రమేష్ ను అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. అయితే, కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో పలువురి దుర్మరణం, మొంథా తుపాన్ సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వ వైఫల్యం నుంచి డైవర్షన్ కోసమే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని వీరు ఆరోపించారు.

# కార్తీకమాసంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు.

- పంపనూరు ఆలయ అధికారులు, పోలీసులకు పరిటాల సునీత ఆదేశం.
- పంపనూరు ఆలయంలో ఎమ్మెల్యే సునీత ప్రత్యేక పూజలు.
- భక్తుల రాక దృష్ట్యా ఏర్పాట్లు, భద్రతా చర్యలు ఉండాలన్న ఎమ్మెల్యే.



సి కే న్యూస్ నవంబర్ 02:కార్తీక మాసంలో పంపనూరు సుబ్రమణ్యస్వామి క్షేత్రానికి ఎక్కువ మంది భక్తులు వస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆమె పంపనూరు క్షేత్రాన్ని సందర్శించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ స్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యే సునీతకు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాసం కావడంతో భక్తులు ఎక్కువగా రావటాన్ని ఆమె గమనించారు. ఆలయం సౌకర్యాల పై భక్తులతో మాట్లాడి తెలుసుకున్నారు. అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. పోలీసులు ప్రత్యేక రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని ఆమె ఆదేశించారు.

# ఎర్రంనాయుడు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి నేతలు



శ్రీకాకుళం, సి కే న్యూస్ నవంబర్ 02: తెలుగుదేశం నాయకులు, మాజీ మంత్రి కింజరపు ఎర్రంనాయుడు 13 వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్, విజయనగరం ఎం.పీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల శాసనసభ్యులు ఈశ్వర రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా లోని రణస్థలం దగ్గర ఉన్న ఎర్రంనాయుడు విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత వీరు బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన ప్రజానాయకుడిగా, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహానేత ఎర్రంనాయుడు కి జోహార్లు అంటూ నినాదలు చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైట్‌హౌజ్ పిచ్చితనాన్ని ప్రదర్శిస్తోంది: ఒబామా




అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా మరోసారి రాజకీయ వేదికపై తన గళాన్ని బలంగా వినిపించారు. వర్జీనియా గవర్నర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, ప్రస్తుత వైట్ హౌజ్ తీరుపై, ముఖ్యంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి అబిగైల్ స్పాన్‌బర్గర్ తరఫున జరిగిన బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు అమెరికా రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.

**"మన దేశం చీకట్లోకి నెట్టబడుతోంది"**

ఒబామా తన ప్రసంగంలో దేశంలో నెలకొన్న పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. "మన దేశం ఈ మధ్య చాలా చీకట్లోకి నెట్టబడుతోంది. మన రాజకీయాలు నైతిక విలువలను కోల్పోతున్నాయి. ప్రతీ రోజూ ఈ వైట్ హౌజ్ నుండి కొత్త అక్రమాలు, నిర్లక్ష్యం, క్రూరత్వం, ఇంకా పిచ్చితనం మాత్రమే బయటకు వస్తున్నాయి" అని ఆయన మండిపడ్డారు. ఈ వ్యాఖ్యల ద్వారా ఒబామా ట్రంప్ పాలనలో విధానపరమైన లోపాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై పెరుగుతున్న ముప్పును ఎత్తి చూపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రంప్ తన సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజల సమస్యలను విస్మరిస్తున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు.

**ప్రజాస్వామ్యం ప్రమాదంలో: ప్రజలకు ఒబామా పిలుపు**

ట్రంప్ పాలనలో అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడిందని ఒబామా గట్టిగా హెచ్చరించారు. ఈ చీకటి నుండి దేశాన్ని బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందని, అందుకోసం తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "మనం ఓడిపోతే, ఈ చీకటి రోజులు ఇంకా ఎక్కువ కాలం కొనసాగుతాయి. కాబట్టి, ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థికి ఓటు వేయడం కేవలం పార్టీకి సంబంధించినది కాదు, ఇది మన ప్రజాస్వామ్యానికి సంబంధించినది."

**వర్జీనియా ఎన్నికలు – ట్రంప్ పాలనకు పరీక్ష**

తాజా వర్జీనియా గవర్నర్ ఎన్నికలు ట్రంప్ పాలన దేశంలో ఎంతమేరకు ప్రభావం చూపుతుందో తేల్చే పరీక్షగా మారిన నేపథ్యంలో ఒబామా ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే జాతీయ ఎన్నికలపై, ముఖ్యంగా మధ్యంతర ఎన్నికలపై డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీల భవితవ్యంపై ప్రభావం చూపనున్నాయి.

ఒబామా వ్యాఖ్యలకు డెమోక్రటిక్ శ్రేణులు మద్దతు తెలుపుతుండగా, రిపబ్లికన్ వర్గాలు మాత్రం తీవ్రంగా స్పందిస్తున్నాయి, ఒబామా గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎదుర్కొన్న సవాళ్లను గుర్తుచేస్తున్నాయి. అమెరికా రాజకీయాల్లో ఒబామా జోక్యం మళ్లీ చురుకుగా మారడంతో, రానున్న రోజుల్లో మరింత వాడీవేడీ చర్చ జరిగే అవకాశం ఉంది.

# ట్రంప్‌ది 'టారిఫ్ టెర్రరిజం'.. ఆఖరుకు రామ్ దేవ్ బాబా కూడా ఏసేసుకున్నాడు..




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై పతంజలి ఆయుర్వేద్ సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లను ఆయన "టారిఫ్ టెర్రరిజం"గా అభివర్ణిస్తూ, ఈ విధానాలు మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం తీవ్ర చర్చకు దారితీశాయి.

**'టారిఫ్ టెర్రరిజం'పై బాబా రామ్‌దేవ్ హెచ్చరిక**

బాబా రామ్‌దేవ్ ట్రంప్ పాలనలో అనుసరిస్తున్న కఠినమైన టారిఫ్ విధానాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విధానాలను ఆయన కేవలం వాణిజ్య పోటీగా కాకుండా, "శక్తివంతమైన దేశాలు పేద దేశాలపై చేస్తున్న ఆర్థిక దాడులు"గా పేర్కొన్నారు. "ప్రపంచం ప్రస్తుతం ఆర్థిక యుద్ధం దిశగా సాగుతోంది. ఇది కేవలం దేశాల మధ్య పోటీ కాదు, పేద దేశాలపై శక్తివంతమైన దేశాలు ఆర్థిక దాడులు చేస్తున్నట్లుగా మారింది. ఈ పరిస్థితుల్లో పేద దేశాలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది," అని బాబా రామ్‌దేవ్ అన్నారు. ఆయన ట్రంప్ విధానాలను సామ్రాజ్యవాద, విస్తరణవాద ధోరణిగా అభివర్ణించారు. ప్రపంచ శక్తి కేవలం కొద్ది మంది వ్యక్తుల చేతిలో కేంద్రీకృతం కావడం ప్రమాదకరమని, ప్రతి దేశం తమ హద్దుల్లో ఉంటూ పరస్పర అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు.

**స్వదేశీ ఉద్యమం: ఆర్థిక యుద్ధానికి ప్రత్యామ్నాయం**

ప్రపంచం ఆర్థిక యుద్ధం వైపు అడుగులు వేస్తున్న తరుణంలో, బాబా రామ్‌దేవ్ భారతీయులకు 'స్వదేశీ' ఉద్యమం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. స్వదేశీ ఉద్యమం అనేది ఎవరిపైనా ఆధారపడకుండా, స్వయంసమృద్ధి సాధించే దిశగా అడుగు. ఇది ప్రస్తుత ఆర్థిక యుద్ధానికి సరైన ప్రత్యామ్నాయం అని ఆయన స్పష్టం చేశారు. ప్రతి భారతీయుడు దేశీయ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

**పతంజలి: దేశీయ విజయం, అంతర్జాతీయ విస్తరణ**

బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణతో కలిసి 2006లో స్థాపించిన పతంజలి ఆయుర్వేద్ సంస్థ ఆయుర్వేద ఔషధాలు, సౌందర్య ఉత్పత్తులు, ఆహార పదార్థాలు వంటి రంగాల్లో భారీ విజయాన్ని సాధించింది. దేశీయంగా బలపడిన ఈ సంస్థ ప్రస్తుతం అమెరికా సహా అనేక అంతర్జాతీయ మార్కెట్లలో తమ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇలాంటి సమయంలో రామ్‌దేవ్ చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయ వాణిజ్య విధానాలపై ఆయనకున్న దృక్పథాన్ని, దేశీయ ఆర్థిక వ్యవస్థ పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తున్నాయి.

బాబా రామ్‌దేవ్

సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో ట్రంప్ విధానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి, భారతీయ 'స్వదేశీ' ఉద్యమం అంతర్జాతీయ వాణిజ్య యుద్ధాన్ని ఏ మేరకు ఎదుర్కోగలదనే అంశాలపై చర్చ మరింత వేడెక్కే అవకాశం ఉంది.

# భారీ ఫైన్ వేసి కోచింగ్ సెంటర్లకు తిక్క కుదుర్చిన సీసీసీఏ




చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవటం అనే నానుడిని వినే ఉంటారు. ఇప్పుడు చెప్పే ఉదంతం అంతకు మించింది. మోసం చేయటం ద్వారా వ్యాపారం చేయాలన్న దుర్మార్గ ఆలోచనలతో వ్యవహరించే కోచింగ్ సెంటర్లకు తాజాగా దిమ్మ తిరిగేలా భారీ ఫైన్ షాక్ తగిలింది. సివిల్స్ (ఐఏఎస్, ఐపీఎస్) కోచింగ్ సెంటర్లు అభ్యర్థుల్ని పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు వీలుగా తప్పుడు మార్గాన్ని ఆశ్రయించాయి. ఇందుకోసం ఇప్పటికే యూపీఎస్సీలో విజయం సాధించిన అభ్యర్థుల పేరుతో కోచింగ్ సెంటర్లు ఓపెన్ చేస్తూ.. మోసం చేస్తున్నాయి.

ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన అభ్యర్థుల పేరుతో ఈ కోచింగ్ సెంటర్లను తెరుస్తున్నారు. దీంతో.. సదరు విజేత గైడెన్స్ ఉంటుందన్న తప్పుడు భావనకు పలువురు కలిగే పరిస్థితి. తీరా చూస్తే.. అడ్మిషన్ల కక్కుర్తితోనే ఈ తరహా తప్పుడు పనులకు పాల్పడుతున్నాయి. ఈ విషయాన్ని 2021లో ఆలిండియా స్థాయిలో 96వ ర్యాంకు సాధించిన మణిశుక్లా.. సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ)కి ఫిర్యాదు చేశారు. మరో అకాడమీతో కలిసి ఆ సంస్థ నిర్వహించిన ఒక్క మాక్ ఇంటర్వ్యూకు హాజరైనట్లుగా మణిశుక్లా పేర్కొన్నారు. తమ కోచింగ్ కారణంగానే మణిశుక్లా సివిల్స్ ను క్రాక్ చేసినట్లుగా తప్పుడు ప్రచారాన్ని షురూ చేశారు. ఈ అంశాన్ని గుర్తించిన అతను సీసీపీఏకు కంప్లైంట్ చేశారు. 2020లో ఆలిండియా ర్యాంకర్ నటాష గోయల్ (175వ ర్యాంక్) సాధించగా..అతడి ఫోటోను కూడా అభిమన్యూ ఐఏఎస్ అకాడమీ వినియోగించింది. అంతేకాదు.. తమ సంస్థ పెట్టినప్పటి నుంచి 2200 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించినట్లుగా ప్రచారం చేసుకుంది.

వీరికి సంబంధించిన వివరాల్ని మాత్రం పేర్కొనలేదు. అక్కడితో ఆగని ఈ సంస్థ 2023లో కూడా 139 మంది తమ వద్ద కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధించినట్లుగా పేర్కొన్నారు. అందులో 88 మంది తమకు తాముగా స్వయంగా ప్రిపేర్ అయి క్రాక్ చేసనట్లుగా గుర్తించారు. ఈ రెండు ఉదంతాలతో పాటు..తమకు అందిన ఫిర్యాదులతో సదరు సంస్థలకు భారీగా ఫైన్ విధిస్తూ షాకిచ్చారని చెప్పాలి.

# కూల్చివేతలే కాదు హైడ్రా ఇలా కూడా చేస్తుంది బాస్



కీలక స్థానాల్లో ఉండే వారు విమర్శలకు అతీతంగా వ్యవహరించటం అంత తేలికైన విషయం కాదు. అదే విధంగా న్యాయం చేసే క్రమంలో జరిగే కొన్ని లోటుపాట్లు చేసిన మంచిని సైతం ఖరాబు చేస్తుంటాయి. అయితే.. ఇందుకు భిన్నంగా వ్యవహరించింది హైడ్రా. మొదట్లో హైడ్రా వేసిన తప్పటడుగుల్ని కాసేపు పక్కన పెడితే.. ఇటీవల కాలంలో ఆ సంస్థ చేస్తున్న పనులు విమర్శకులు సైతం ప్రశంసించే పరిస్థితి. ప్రభుత్వ భూములు.. చెరువులు.. కుంటలు.. నాలాలు అక్రమించే వారికి చుక్కలు చూపిస్తున్న వైనం..గతంలో హైడ్రాకు జరిగిన డ్యామేజ్ ను భర్తీ చేస్తూ అంతకంతకూ దాని ఇమేజ్ పెరుగుతోంది. శనివారం అమీన్ పూర్ (చందానగర్ సరిహద్దుల్లో ఉంటుంది. సాంకేతికంగా మెదక్ జిల్లా పరిధిలోకి వస్తుంది) లో ఒక భారీ అపార్ట్ మెంట్ భవనాన్ని కూల్చేసిన (?) వైనం చూసినప్పుడు.. హైడ్రా కమిట్ మెంట్ ఎంత పక్కాగా ఉందన్నది అర్థమవుతుంది.అంతేకాదు.. జరిగిన తప్పును ఒప్పు చేసే క్రమంలో దూకుడు ప్రదర్శించకుండా.. విమర్శలకు తావివ్వని వైనం ఆసక్తికరంగా మారింది. అయితే.. ఇదేమీ మీడియా ఫోకస్ కాకపోవటం నిజంగానే దాని బ్యాడ్ లక్ గా చెప్పాలి. విషయాన్ని సూటిగా.. సింపుల్ గా చెప్పాలంటే.. ఒక బిల్డర్ అతని భాగస్వాములు ఐదు అంతస్తుల అపార్ట్ మెంట్ నిర్మించారు. అయితే.. అందులో కొంత ప్రభుత్వ భూమి.. మరికొంత బిల్డర్ సొంతభూమి ఉంది. అంటే.. నిర్మాణదారు తన సొంత భూమితో పాటు ప్రభుత్వ భూమిని అక్రమించుకొని ఐదు అంతస్తుల భారీ భవనాన్ని నిర్మించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన హైడ్రా.. ఐదు అంతస్తుల్లో నిర్మించిన అపార్టు మెంట్ లో కొంత భాగం ప్రభుత్వ భూమిని అక్రమించి నిర్మించినట్లుగా గుర్తించారు. అన్ని రికార్డుల్ని పక్కాగా సేకరించి.. వారు చేసింది తప్పన్న విషయాన్ని గుర్తించి..శనివారం ఉదయం బాహుబలి క్రేన్ ను తీసుకొచ్చి కూల్చివేతలు చేపట్టారు. ఇక్కడే హైడ్రాను ప్రత్యేకంగా అభినందించాలి. తాను చట్టబద్ధంగా వ్యవహరిస్తానన్న విషయాన్ని స్పష్టం చేస్తూ.. ప్రభుత్వ భూమిలో నిర్మించిన అపార్టుమెంట్ భాగాన్ని కూల్చేశారు. అంటే.. మొత్తంఅపార్టుమెంట్ ను కూల్చలేదు. కేవలం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కొన్ని టూ బీహెచ్ కే.. కొన్ని త్రీ బీహెచ్ కేలను మాత్రమే కూల్చేశారు. మిగిలిన భవనాన్ని అలానే ఉంచేశారు. అంటే.. ఐదు అంతస్తుల అపార్టుమెంట్ ను ప్రభుత్వ స్థలంలో ఉన్న భాగాన్ని కూల్చేసి.. మిగిలిన భాగాన్ని అలానే వదిలేశారు. ఇంత జాగ్రత్తగా వ్యవహరించటం నిజంగానే అభినందనీయం.

అక్రమ నిర్మాణం పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేపట్టకుండా.. ఎవరూ వేలెత్తి చూపని రీతిలో వ్యవహరించారు. బ్యాడ్ లక్ ఏమంటే.. తెలుగు మీడియాలో ఒకరిద్దరు మినహా.. మిగిలిన వారంతా కూడా ఐదు అంతస్తుల అపార్టుమెంట్ భవనాన్ని హైడ్రా కూల్చేసిందని వార్తలు ఇవ్వటం గమనార్హం. ఇటీవల కాలంలో హైడ్రా చాలానే నిర్మాణాల్ని కూల్చేసింది. అయితే.. తాజా ఉదంతం మాత్రం రోటీన్ కు భిన్నమైనది. మామూలుగా అయితే ఇలాంటి విషయాల్ని ప్రత్యేకంగా పేర్కొంటూ మీడియాలో వార్తలు ఇవ్వాలి. అందుకు భిన్నంగా హైడ్రా కూల్చివేతలంటూ నిజాన్ని పక్కన పెట్టేసినట్లుగా వార్తలు ఇవ్వటం చూస్తే.. సున్నితత్వాన్ని మిస్ అవుతున్నామా? అన్న భావన కలుగక మానదు.

# భారత్‌పై పాక్ 'పరోక్ష యుద్ధం' ఆరోపణలు: అఫ్గాన్ ఘర్షణలతో బిజీగా ఉంచాలనే వ్యూహమట




పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ప్రస్తుతం నెలకొన్న ఘర్షణల వెనుక భారతదేశం ఉందని, తమను "ఘర్షణలతో బిజీగా ఉంచాలనే వ్యూహం"లో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

**ఖవాజా ఆసిఫ్ ఆరోపణల సారాంశం**

ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "భారత్ తూర్పు (భారత్–పాక్), పశ్చిమ (పాక్–అఫ్గాన్) సరిహద్దులపై మాకు సమస్యలు సృష్టిస్తోంది." "అఫ్గాన్‌తో వివాదాలను ముద్రించాలనే ప్రణాళికలతో భారత్ పరోక్షంగా జోక్యం చేసుకుంటోంది." అఫ్గాన్ ఘర్షణలతో పాటు, 'ఆపరేషన్ సిందూర్' వంటి అంశాలను ప్రస్తావిస్తూ ఆయన భారత్‌పై విమర్శలు గుప్పించారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచే భారత్ పాకిస్థాన్‌పై పరోక్ష యుద్ధం కొనసాగిస్తోందని, దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆసిఫ్ తెలిపారు. "అవసరమైతే ఆ ఆధారాలను అంతర్జాతీయ వేదికపై బయటపెడతాం," అని ఆయన హెచ్చరించారు.

**అఫ్గాన్‌పై పాక్ వైఖరి**

సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో తమ దేశంలో అక్రమంగా నివసిస్తున్న అఫ్గాన్ పౌరుల సమస్యను పాక్ ఇప్పటికే అంతర్జాతీయ వేదికల్లో లేవనెత్తిందని ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. "అఫ్గాన్ భూభాగం నుంచి జరిగే ఏదైనా చట్టవిరుద్ధమైన చర్యలకు ఆ దేశమే బాధ్యత వహించాలి," అని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ తరఫున ఎలాంటి శత్రుత్వ చర్యలు జరగడం లేదని, కాల్పుల విరమణ ఉల్లంఘనకు అఫ్గాన్ బలగాలే కారణమని ఆయన ఆరోపించారు.

**శాంతి చర్చల ప్రయత్నాలు**

ఇటీవల పాక్–అఫ్గాన్ సరిహద్దుల్లో ఘర్షణలు పెరిగినప్పటికీ, తుర్కియే , ఖతార్ దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తూ శాంతి చర్చలకు వేదిక కల్పించాయి. నవంబర్ 6న ఇరుదేశాల ప్రతినిధులు మరోసారి చర్చలకు కూర్చోనున్నారు. పాకిస్థాన్ నాయకులు తమ లోపలి రాజకీయ, భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు భారత్‌పై నిందలు మోపడం పాత వ్యూహమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అఫ్గానిస్థాన్‌తో ఘర్షణల నేపథ్యంలో అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నంగానే ఈ తాజా ఆరోపణలను చూస్తున్నారు.

# నువ్వులు మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు.. రోజూ వాటిని ఇలా తినండి..



భారతీయులు ఎంతో పురాతన కాలం నుంచి తింటున్న ఆహారాల్లో నువ్వులు కూడా ఒకటి. నువ్వులకు కొన్ని వేల ఏళ్ల చరిత్ర ఉంది. వీటిని ఎంతో కాలం నుంచి ఆహారంగా తింటున్నారు. నువ్వులతో అనేక రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. నువ్వులతో తయారు చేసే తీపి వంటకాలు ఎంతో రుచిగా ఉంటాయి. నువ్వుల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, ఫైబర్, మినరల్స్, వృక్ష సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. నువ్వులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. నువ్వులను గుప్పెడు మోతాదులో తీసుకుని పెనంపై కాస్త వేయించి రోజూ తినాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. నువ్వులను తినడం వల్ల పలు అనారోగ్య సమస్యలను సైతం నయం చేసుకోవచ్చు.

**హైబీపీ ఉన్నవారికి..**

నువ్వుల్లో ఫైటో స్టెరాల్స్, లిగ్నన్స్ అనే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీనివల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. నువ్వుల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నువ్వుల్లో ఐరన్, కాపర్ అధికంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాలు, హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**ఎముకల దృఢత్వానికి..**

నువ్వుల్లో అనేక రకాల మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్‌ను అధికంగా పొందవచ్చు. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయం చేస్తాయి. ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. విరిగిన ఎముకలు ఉన్నవారు నువ్వులను రోజూ తింటుంటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. నువ్వుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు సైతం అధికంగా ఉంటాయి. అలాగే వీటిల్లో సెసమోల్ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. అందువల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**డయాబెటిస్ ఉంటే..**

నువ్వులను రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా లభించి షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వీటిని రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉన్న కారణంగా నువ్వులను రోజూ తింటుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. అలాగే అధిక బరువును తగ్గించుకోవచ్చు. నువ్వులను తినడం వల్ల సెసమిన్, సెసమోల్ అనే యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ముఖ్యంగా క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. నువ్వుల్లో అనేక రకాల బి విటమిన్లతోపాటు జింక్ కూడా అధిక మొత్తంలో ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటుంటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇలా నువ్వులను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.



# పచ్చి మిర్చి లేదా ఎండు మిర్చి..

**రెండింటిలో మనకు ఏవి ఎక్కువ పోషకాలను అందించి మేలు చేస్తాయి..?**

మిరపకాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. కొందరు పచ్చి మిర్చిని ఎక్కువగా వాడుతారు. కొందరు ఎండు మిర్చిని లేదా ఎండు కారాన్ని వాడుతారు. వేటిని వాడినా కూరల్లో వేస్తే మాత్రం కారంగానే ఉంటాయి. అయితే పచ్చి మిర్చి లేదా ఎండు మిర్చి.. రెండింటిలో ఏవి మనకు ఎక్కువ లాభాలను, పోషకాలను అందిస్తాయి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. పచ్చి మిర్చి లేదా ఎండు మిర్చి ఏదైనా సరే పోషకాలు అధికంగానే ఉంటాయి. కానీ పచ్చి మిర్చిలో పోషకాల శాతం కాస్త ఎక్కువగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుక పోషకాలు అధికంగా కావాలంటే పచ్చి మిర్చిని తినాల్సి ఉంటుంది. అయితే పచ్చి మిర్చిని నేరుగా తినకూడదు. ఉడకబెట్టి తినాలి. దీని వల్ల ఎక్కువ పోషకాలను పొందవచ్చని అంటున్నారు.

**పచ్చి మిర్చి..**

పచ్చి మిర్చిలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల ఐరన్ లోపం సమస్యను తగ్గించుకోవచ్చు. పచ్చి మిర్చిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. క్యాలరీలు అసలు ఉండవు. కనుక పచ్చి మిర్చిని తింటే డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అలాగే బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. పచ్చి మిర్చిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది.

**ఎండు మిర్చి..**

పచ్చిమిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీని వల్ల కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇక ఎండు మిర్చి లేదా ఎండు కారం తింటే విటమిన్ ఎ ను అధికంగా పొందవచ్చు. మిర్చి ఎరుపు రంగులోకి మారడం వల్ల అందులో బీటా కెరోటిన్ శాతం పెరుగుతుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తగ్గిపోతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఎండు మిర్చిలో క్యాప్సెయిసిన్ శాతం పెరుగుతుంది. ఇది మరింత మెరుగ్గా మెటబాలిజంను పెంచి ఇంకా ఎక్కువగా కొవ్వు కరిగేలా చేస్తుంది. అలాగే నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

**వేటిని తినాలి..?**

ఎండు మిర్చిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా మారుస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఎండు మిర్చిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. కనుక ఎండు మిర్చిని తీసుకుంటే కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అయితే ఎండు మిర్చి లేదా పచ్చి మిర్చి రెండూ మనకు లాభాలను అందించేవే. కానీ విటమిన్ సి, చర్మ సంరక్షణ, జీర్ణ సమస్యలను తగ్గించుకోవడం కోసం, ఇతర పోషకాలకు గాను పచ్చిమిర్చిని తినాలి. అదే విటమిన్ ఎ, కంటి చూపు, రోగ నిరోధక శక్తి, నొప్పులకు గాను ఎండు మిర్చిని తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా వీటిని తీసుకుంటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# ఉల్లిపాయలతో ఇంటి చిట్కాలు..

## ఈ విధంగా వాడితే ఎన్నో అనారోగ్యాలకు చెక్ పెట్టవచ్చు..!

ఉల్లిపాయలను మనం రోజూ వంటల్లో వాడుతుంటాం. అనేక రకాల కూరల్లో ఉల్లిపాయలను వేస్తుంటారు. ఉల్లిపాయలను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఉల్లిపాయలను పచ్చిగా కూడా తింటుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం ఉల్లిపాయలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఉల్లిపాయల్లో అనేక పోషకాలు ఉంటాయి. అందువల్ల ఉల్లిపాయలను రోజూ పచ్చిగా తింటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే ఉల్లిపాయలను పలు విధాలుగా ఉపయోగించడం వల్ల కొన్ని రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చు. పలు ఇంటి చిట్కాల్లో ఉల్లిపాయలను ఉపయోగించాల్సి ఉంటుంది. దీనివల్ల పలు అనారోగ్య సమస్యలు నయం అవుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. అనేక వ్యాధులు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలోనూ ఇవి అద్భుతంగా పనిచేస్తాయి. అందుకుగాను ఉల్లిపాయలతో పలు పదార్థాలను కలిపి వాడాల్సి ఉంటుంది.



**హైబీపీ తగ్గేందుకు, రోగ నిరోధక శక్తి పెరిగేందుకు..**

హైబీపీని తగ్గించడంలో ఉల్లిపాయలు అద్భుతంగా పనిచేస్తాయి. అందుకు గాను ఉల్లిపాయ రసం, తేనెలను ఒక టీస్పూన్ చొప్పున తీసుకుని కలిపి రోజూ ఉదయం, సాయంత్రం సేవిస్తుండాలి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి మేలు జరుగుతుంది. భోజనంలో భాగంగా పచ్చి ఉల్లిపాయను 30 గ్రాముల మోతాదులో తింటుండాలి. దీంతో జీర్ణ సమస్యలు ఉండవు. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఉల్లిపాయలు, కీరదోస, టమాటాలు, క్యారెట్, కొత్తిమీరలను తీసుకుని కట్ చేసి మిక్సీలో వేసి పేస్ట్ లా చేయాలి. అందులో నిమ్మరసం పిండి రోజుకు ఒక్కపూట తీసుకోవాలి. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు నయం అవుతాయి.

**శ్వాసకోశ వ్యవస్థ పనితీరుకు..**

ఉల్లిపాయల రసం 2 టీస్పూన్లు, తేనె 2 టీస్పూన్లు, అల్లం రసం 1 టీస్పూన్ మోతాదులో తీసుకుని బాగా కలిపి భోజనం తరువాత రోజూ తీసుకోవాలి. ఇలా రోజూ రాత్రి పూట తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు తగ్గుతాయి. ముఖ్యంగా ఆయాసం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా ఉన్న వారికి మేలు జరుగుతుంది. అలాగే ఈ చిట్కాను పాటిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఆకలి పెరుగుతుంది. ఉల్లిపాయల రసం 1 టీస్పూన్, తేనె 1 టేబుల్ స్పూన్ మోతాదులో తీసుకుని రెండింటినీ కలిపి రోజుకు 3 పూటలా తాగాలి. ఇలా చేస్తుండడం వల్ల కూడా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. టాన్సిల్స్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. టాన్సిల్స్ వాపులను తగ్గించుకోవచ్చు.


**కీళ్ల నొప్పులు, వాపుల సమస్యకు..**

ఆవనూనెతో ఉల్లిపాయలను కలిపి మెత్తగా దంచాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని కీళ్ల నొప్పులు ఉన్న చోట రాయాలి. ఇలా రోజూ చేస్తుంటే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కొద్దిగా నెయ్యిని వేడి చేసి దాన్ని చర్మంపై గడ్డలు ఉండే చోట రాయాలి. అనంతరం ఉల్లిపాయలను ఉడికించి దంచి ఆ మిశ్రమాన్ని ఆయా భాగాలపై రాయాలి. తరువాత కట్టు కట్టాలి. దీంతో గడ్డలు మెత్తబడి పగిలిపోతాయి.

సమస్య తగ్గుతుంది. అలాగే ముక్కు నుంచి రక్తం కారే సమస్య ఉన్నవారు ఉల్లిపాయలను దంచి రసం తీసి దాన్ని రెండు చుక్కల చొప్పున ముక్కు రంధ్రాల్లో వేస్తుండాలి. దీంతో సమస్య నుంచి బయట పడవచ్చు. చెవినొప్పిని తగ్గించడంలోనూ ఉల్లిపాయలు బాగానే పనిచేస్తాయి. ఇందుకు గాను ఉల్లిపాయల రసాన్ని వేడి చేసి 2 లేదా 3 చుక్కల చొప్పున చెవుల్లో వేయాలి. ఇలా చేస్తుంటే సమస్య తగ్గిపోతుంది. పాదాల పగుళ్లపై ఉల్లిపాయలను మర్దనా చేస్తుంటే సమస్య నుంచి బయట పడవచ్చు. ఇలా అనేక రకాలుగా ఉల్లిపాయలను ఇంటి చిట్కాల్లో ఉపయోగించుకోవచ్చు. అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు.

# గాలి కాలుష్యంతో బ్రెయిన్ స్ట్రోక్

బ్రెయిన్ స్ట్రోక్ ప్రమాదాన్ని గాలి కాలుష్యం పెంచుతున్నది. ఏటా లక్షల మంది ప్రాణాలను తీస్తున్నదని 2024 బయోమెడ్ సెంట్రల్ (బీఎంసీ) పబ్లిక్ హెల్త్ అధ్యయనం వెల్లడించింది. వాయు కాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఇరవై లక్షల మంది స్ట్రోక్ బారిన పడుతున్నట్లు ఈ సర్వే తేల్చింది. భారతదేశంతో సహా తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో సంభవించే నాలుగు బ్రెయిన్ స్ట్రోక్ మరణాలలో.. ఒకటి గాలి కాలుష్యం వల్లేనని కనుగొన్నది. ముఖ్యంగా.. నగరాలు, పట్టణ ప్రాంత యువకులు ఎక్కువగా దీని బారిన పడుతున్నట్లు వెల్లడైంది. పీఎం 2.5 వంటి సూక్ష్మ కణాలు.. ఊపిరితిత్తుల రక్షణ వ్యవస్థను దాటుకొని రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తున్నాయట. రక్త నాళాల్లో అడ్డంకులు సృష్టించి.. బ్రెయిన్ స్ట్రోక్‌కు కారణం అవుతున్నాయని అధ్యయనకారులు చెబుతున్నారు.



మన దేశంలో మూడు దశాబ్దాలుగా బ్రెయిన్ స్ట్రోక్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. గాలి కాలుష్యం వల్ల స్ట్రోక్ బారిన పడుతున్నవారిలో యువతే ఎక్కువగా ఉంటున్నదట. దాదాపు 20-30 శాతం స్ట్రోక్‌లు 50 ఏళ్లలోపు వారిలోనే సంభవిస్తున్నాయట. వీరిలో ప్రాణాలతో బయటపడిన వారిలో 50 శాతం మంది శాశ్వత వైకల్యాలతో మిగిలిపోతున్నారట.

ఈ పరిస్థితిని తప్పించుకోవాలంటే.. ఆకస్మికంగా బలహీనమవ్వడం, మాటలు తడబడటం, ముఖం వాలిపోవడం, శరీరం సమతుల్యత కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. ఇక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ధూమపానం మానేయడం, చురుకైన జీవనశైలి, గాలి కాలుష్యానికి దూరంగా ఉండటం, ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం వల్ల స్ట్రోక్ ప్రమాదం నుంచి బయట పడొచ్చని చెబుతున్నారు.

# రిస్క్ చేయాలని డిసైడైన జాన్వీ కపూర్



ఎవరికైనా సక్సెస్, ఫెయిల్యూర్లు సహజం. అయితే సక్సెస్ ఎవరికైనా కిక్కిస్తే ఫెయిల్యూర్ మాత్రం చాలా డిజప్పాయింట్ చేస్తుంది. అయితే కొందరు మాత్రం ఫెయిల్యూర్ ను దృష్టిలో పెట్టుకుని, మళ్లీ అలాంటివి రాకుండా జాగ్రత్త పడితే, ఇంకొందరు మాత్రం ఫెయిల్యూర్ వచ్చినంత మాత్రాన దిగులు పడుతూ కూర్చుంటే ఎలా అని కెరీర్లో ముందుకెళ్తూ ఉంటారు. జాన్వీ కపూర్ ఇందులో ఆఖరి కోవలోకి వస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ, తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా జాన్వీ నుంచి వచ్చిన పరమ్ సుందరి, సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాల్ని అందుకోలేకపోయాయి. అయినప్పటికీ జాన్వీ కృంగి పోలేదు.



**యాక్షన్ సినిమాకు ఓకే చెప్పిన జాన్వీ**

ఆ సినిమాలు ఫ్లాప్ అయినా జాన్వీ మాత్రం తర్వాతి సినిమాను లైన్ లో పెట్టి అందరికీ షాకిచ్చింది. టైగర్ ష్రాఫ్, లక్ష్య ప్రధాన పాత్రల్లో కరణ్ జోహార్ నిర్మాణంలో ఓ కొత్త యాక్షన్ డ్రామాకు జాన్వీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే జాన్వీ ఈ సినిమా ఒప్పుకోవడానికి కారణం.. తాను కేవలం రొమాంటిక్ సినిమాలు మాత్రమే కాదు, ఏ జానర్ సినిమాలైనా చేయగలనని నిరూపించుకోవాలనుకోవడం.

రాజ్ మెహతా దర్శకత్వంలో రానున్న ఈ సినిమా యాక్షన్, రివెంజ్, ఇంటెన్స్ డ్రామాతో రూపొందనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ మూవీలో జాన్వీకి చాలా స్ట్రాంగ్ రోల్ దక్కిందని, ఈ సినిమా ద్వారా తన ఎనర్జీ, ఎమోషన్, స్క్రీన్ ప్రెజెన్స్ ను మరింత బలంగా చూపించే అవకాశముందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఫ్యాన్స్ మాత్రం టైగర్ ష్రాఫ్, లక్ష్యతో జాన్వీ కెమిస్ట్రీ ఎలా ఉంటుందోనని డిస్కస్ చేసుకుంటున్నారు.

**ఛాలెంజింగ్ రోల్స్ పై ఫోకస్**

రెండు ఫ్లాపుల తర్వాత జాన్వీ ఇలాంటి అడుగు వేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఇలాంటి సినిమాలు ఎంచుకుని, ఫ్లాపులు తన కెరీర్ ను డిసైడ్ చేయలేవని జాన్వీ నిరూపించుకోవాలని చూస్తుంది. అంతేకాదు, నటిగా కూడా తనను ఛాలెంజ్ చేసే సినిమాలను ఎంచుకోవాలని డిసైడై, అలాంటి క్యారెక్టర్లపైనే జాన్వీ ఫోకస్ చేసి రిస్క్ చేయడానికి కూడా జాన్వీ రెడీ అయిందని బాలీవుడ్ మీడియా వర్గాలంటున్నాయి. ఈ సినిమా సక్సెస్ అయితే ఇప్పటివరకు ఉన్న జాన్వీ క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఎవరైనా వరుస ఫ్లాపులు వచ్చినప్పుడు సేఫ్ ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుని హిట్ అందుకోవాలని చూస్తారని, కానీ జాన్వీ మాత్రం భిన్నంగా ఆలోచించి తన సత్తా ఏంటో చాటాలని కసిగా ఉందని, ఏ నటికైనా ఇలాంటి లక్షణమే ఉండాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



# డార్లింగ్‌తో సమంతకు ఎందుకు కుదరలేదు?



టాలీవుడ్ అగ్ర కథానాయికగా ఎదిగిన సమంత .. మహేష్, పవన్ కల్యాణ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాని, నాగచైతన్య లాంటి టాప్ హీరోల సరసన నటించిన సంగతి తెలిసిందే. అటు కోలీవుడ్ స్టార్లు సూర్య, విజయ్, విక్రమ్, కార్తీ, శివ కార్తికేయన్, విశాల్ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది.

అయితే పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ సరసన ఎందుకు నటించలేదు? ఈ ప్రశ్నకు ఒకే ఒక్క సమాధానం... ఆ ఇద్దరి మధ్యా హైట్ పెద్ద అడ్డంకిగా మారిందని పలువురు విశ్లేషిస్తున్నారు. సమంత కంటే ప్రభాస్ 10 ఇంచీల ఎత్తు ఎక్కువ. దీనివల్ల ఇద్దరినీ ఒకే ఫ్రేమ్‌లో బంధించడానికి ఛాయాగ్రాహకుడు ఎక్కువ శ్రమించాల్సి ఉంటుంది. పెద్ద తెర కోసం పెయిర్ ఎంపిక ఎప్పుడూ అంత సులువేమీ కాదు అంటూ కొన్ని హిందీ వెబ్ సైట్లు కథనాలు వేయడం విశేషం. అయినా నాయకా నాయికల ఎంపిక విషయంలో ఆ ఇద్దరి ఒడ్డు పొడుగు కుదరాలి. చాలా విషయాల్లో సింక్ కుదరాలి. అప్పుడే ఆడియెన్ తన్మయంలోకి వెళతాడు. కానీ కొన్ని అడ్డంకులు ఆ ఇద్దరి కలయికకు సమస్యగా మారాయి. అయితే ఇంచుమించి ప్రభాస్ అంత ఎత్తు ఉండే మహేష్ సరసన నటించగలిగినప్పుడు ప్రభాస్ తోనే సమంతకు ఎందుకు కుదరలేదు? అనే సందేహం రావొచ్చు. ఇది పూర్తిగా సమంత ఎంపిక. ప్రభాస్ సరసన నటించేందుకు ఆప్షన్ ఉన్నా కానీ, అప్పటికి తన కెరీర్ జర్నీకి సంబంధించిన ఎంపికలు అలా ముగిసిపోయాయి. ప్రభాస్ తన ఎత్తుకు సరిపోయే టాప్ హీరోయిన్స్ అనుష్క, కాజల్ అగర్వాల్, నయనతార, నమిత వంటి నాయికలను ఎంపిక చేసుకున్నాడు. అయితే అంతగా ఎత్తు లేకపోయినా, వర్షం చిత్రంలో త్రిష తో, ఛత్రపతిలో శ్రీయతో ప్రభాస్ సింక్ అయిన విధానం చర్చించదగినదే. ఇన్నేళ్లలో డార్లింగ్ సరసన నటించకపోయినా కానీ, సమంతకు దారులు పూర్తిగా మూసుకుపోలేదు. మునుముందు ప్రభాస్ సరసన నటించేందుకు ఆస్కారం లేకపోలేదు. ప్రభాస్ పాన్ ఇండియాలో సత్తా చాటుతున్న ఈ సమయంలో లోకల్ గాళ్స్ కంటే, బాలీవుడ్ నటీమణుల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నాడు. కానీ ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ వెబ్ సిరీస్ లతో సమంత పేరు కూడా పాన్ ఇండియాలో మార్మోగుతోంది. అందువల్ల ప్రభాస్ సరసన సమంత నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. కొన్నిటికి కాలమే సమాధానం చెబుతుంది. తొందర్లోనే ఈ రేర్ కాంబినేషన్ కుదురుతుందేమో చూడాలి. అనుష్క సరసన సూర్యను సింగం ఫ్రాంఛైజీ కోసం మ్యానేజ్ చేసినట్టే ఛాయాగ్రాహకుడు కొంత శ్రమిస్తే, ప్రభాస్ సరసన సమంతను కూడా సెట్ చేయగలరు.